

కమ్యూనిటీహాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

కాలనీల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, జూలై 7(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని కాలనీల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సీబీఐ కాలనీ కమ్యూనిటీ హాల్‌కు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీబీఐ కాలనీవాసులు తమ సొంత నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకవస్తే పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, సీబీఐకాలనీ అధ్యక్షుడు మువ్వ సతీష్‌చౌదరి, అనిల్‌చౌదరి, సుబ్బారావు, యాదగిరి, గోవర్ధన్‌చౌదరి, జగన్‌మోహన్‌రెడ్డి, రాజుయాదవ్, పావనిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి కృషి

వనస్థలిపురం, జూలై 7(ఆంధ్రజ్యోతి): వనస్థలిపురం రైతుబజార్ వద్ద కాలనీవాసులు ఎదుర్కొంటున్న తీవ్ర ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించి కాలనీవాసులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హయత్‌నగర్ డివిజన్ కమలానగర్‌లో వనస్థలిపురం తూర్పుకాలనీల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకవచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుబజార్ వద్ద తీవ్ర ట్రాఫిక్ సమస్యకు త్వరలోనే పరిష్కారం చేస్తామన్నారు. రైతుబజార్ సమీపంలో వ్యాపారం చేసుకునే వారికి ఇబ్బందులు తలెత్తకుండా రాబోయే రెండు, మూడు రోజుల్లో వారితో సమావేశం నిర్వహించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీసీ తిప్పర్తి యాదయ్య, ట్రాఫిక్ ఏసీపీ నవీన్‌రెడ్డి, వనస్థలిపురం ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు, ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి, కాలనీ అధ్యక్షులు దీపావళి శ్రవణ్, లక్ష్మారెడ్డి, చౌదరి దయాకర్‌లింగం, సుదర్శన్‌రెడ్డి, నర్సింహారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

తుర్కయంజాల్ మున్సిపాలిటీని తీర్చి దిద్దుతా

● కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రంగారెడ్డి

హయత్‌నగర్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులోని ఈస్ట్ సూరజ్‌నగర్‌కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీహాల్‌ను ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి స్థానిక కౌన్సిలర్ కవితా శేఖర్‌గౌడ్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు. అనంతరం కాలనీలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, రోడ్డు డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ హరితాధన్‌రాజ్‌గౌడ్, కమిషనర్ అమరేందర్‌రెడ్డి, టీసాట్ సీఈవో వేణుగోపాల్‌రెడ్డి, మంగమ్మ శివకుమార్, కౌన్సిలర్ కొశిక ఐలయ్య, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు

అబ్దుల్లాపూర్‌మెట్, జూలై 7(ఆంధ్రజ్యోతి): అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మజీద్‌పూర్ గ్రామ పంచాయతీ ఇందిరమ్మ కాలనీలోని ప్రభుత్వ భూమి ఆక్రమణపై కాలనీవాసులు ఆదివారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. 2008 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మజీద్‌పూర్ సర్వే నంబర్ 24, 26లోని ప్రభుత్వ భూమిని ఇందిరమ్మ పథకంలో భాగంగా ఇళ్లులేని పేదలకు 60 గజాల చొప్పున కేటాయించిందని తెలిపారు. కాలనీ భవిష్యత్ అవసరాల కోసం మరో 1200 గజాల స్థలాన్ని కేటాయించినట్లు చెప్పారు. అయితే ఇటీవల కొంతమంది అధికార పార్టీకి చెందిన నాయకులు గతంలో ప్రభుత్వ భూమిని అమ్ముకున్న రైతులను రెచ్చగొట్టి సదరు స్థలాన్ని ఆక్రమించేలా ఉసిగొల్పారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. ప్రజా అవసరాల కోసం వదిలేసిన స్థలాన్ని కాపాడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే ఆక్రమణకు గురైన స్థలాన్ని స్వాధీనం చేసుకొని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాలనీవాసులు నారోజు రాజారాం చారి, యాదయ్య, వెంకటేశ్, రఘు, కృష్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.



సెల్‌టవర్ నిర్మాణం చేపట్టొద్దని ఆందోళన చేస్తున్న కార్పొరేటర్, కాలనీవాసులు

సెల్‌టవర్ నిర్మాణం చేపట్టవద్దు

వనస్థలిపురం, జూలై 7(ఆంధ్రజ్యోతి): జనవాసాల మధ్య సెల్‌టవర్ నిర్మాణం చేపట్టవద్దని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. హయత్‌నగర్ డివిజన్ ద్వారకామాయినగర్‌కాలనీలో నూతనంగా చేపడుతున్న సెల్ టవర్‌ను నిర్మించవద్దని కాలనీవాసులు ఆదివారం నిరసన చేపట్టారు. కార్పొరేటర్ హాజరై నిరసన చేపడుతున్న కాలనీవాసులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో సెట్‌టవర్‌ను ఎట్టిపరిస్థితుల్లో ఏర్పాటు చేయరాదని హెచ్చరించారు. సీసీపీ శ్రావణితో కార్పొరేటర్ ఫోన్‌లో మాట్లాడి సెల్‌ఫోన్ టవర్‌ను తొలగించాలని కోరగా, సోమవారం సెల్ టవర్‌ను పరిశీలించి తొలగిస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కె.ప్రభులింగం, ప్రధానకార్యదర్శి ఎస్.ప్రవీణ్‌కుమార్‌గౌడ్, రామారావు, సరళారెడ్డి, జనార్దన్‌గుప్తా, ఉమాయాదవ్, శ్రీధర్‌రెడ్డి, రాజు, సాయికృష్ణ, సరస్వతి, నిర్మల, నాగమణి, జానకమ్మ పాల్గొన్నారు.



శ్రీరామహిల్స్‌కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు

శ్రీరామహిల్స్‌కాలనీ సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక

వనస్థలిపురం, జూలై 7(ఆంధ్రజ్యోతి): శ్రీరామహిల్స్‌కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా చక్ర జైపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బోడిగ స్వామిగౌడ్, ఉపాధ్యక్షులుగా డక్యా నాయక్, కొత్త రాజశేఖర్‌రెడ్డి, కార్యదర్శిగా పీ.శరత్‌చంద్రారెడ్డి, సంయుక్త కార్యదర్శులు పాండు, వై.సతీష్‌రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా మంగ అరుణ్, సీహెచ్.శివలింగం, కోశాధికారిగా ఎం.వెంకట్‌రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శిగా నల్ల రాము, టీ.రామలింగం, కార్యవర్గ సభ్యులుగా ఆర్.తిరుమల్‌రెడ్డి, నాగిరెడ్డి, పరిపూర్ణాచారి, బీ.బుచ్చయ్య, బీ.దయానంద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇరువై సంవత్సరాల తర్వాత కాలనీలో ఎన్నికల ద్వారా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. తమ ఎన్నికకు కృషి చేసిన కాలనీవాసులకు ధన్యవాదాలు తెలిపారు.

ఎల్బీనగర్ ప్రజలకు అండగా ఉంటా

● మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

చంపాపేట/ఎల్‌బీనగర్, జూలై 7(ఆంధ్రజ్యోతి): పరిచయం లేని వ్యక్తినైన తనను అక్కున చేర్చుకున్న ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా నిలుస్తానని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హస్తినాపురం డివిజన్‌లోని పిండి పుల్లారెడ్డిగార్డెన్, లింగోజిగూడ డివిజన్‌లోని జ్యోతిక్లబ్‌లో ఆదివారం డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో కృతజ్ఞత సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈటల మాట్లాడుతూ తనను ఎంపీగా గెలిపించిన ప్రజలకు ఐదు సంవత్సరాల పాటు సేవ చేస్తానని, సమస్యల పరిష్కారం కోసం ఎక్కడికీ వెళ్లొద్దన్నారు. నేనే మీ వద్దకు వచ్చి సమస్యలను పరిష్కరిస్తానని ఆయన చెప్పారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా, ఆపద వచ్చినా మీలో ఒకడిగా కుటుంబ సభ్యునిగా ఆదుకుంటానని ఈటల చెప్పారు. ఎల్బీనగర్‌లో తనకు లక్షా ఆరువేల మెజార్టీ అందించారని గుర్తు చేశారు. ఎన్ని జన్మలెత్తిన ఇక్కడి ప్రజల రుణం తీర్చుకోలేనని, ధర్మంగా, న్యాయంగా తనకు ఓట్లు వేయడమే కాకుండా ఒక్కొక్కరు మరో పది మంది చేత ఓట్లు వేయించారని అన్నారు. రెండు దశాబ్దాల పాటు తెలంగాణ కోసం కొట్లాడిన, మంత్రిగా సేవలు చేశానని ఈటల అన్నారు. హస్తినాపురం, లింగోజిగూడ డివిజన్లలో పార్టీ కార్పొరేటర్లు లేకున్నా స్థానిక బీజేపీ నేతలు మీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని, జీహెచ్ఎంసీ, రాష్ట్ర స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను పీఎం మోదీ సహకారంతో కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి కాలనీలలో వివిధ అభివృద్ధితో పాటు కమ్యూనిటీ హాల్స్, శ్మశానవాటికలు అభివృద్ధి చేయనున్నట్లు ఈటల పేర్కొన్నారు. వనస్థలిపురం డివిజన్‌లోని పనామా వద్ద ఫ్లైఓవర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. అనంతరం కాలనీ సంక్షేమ సంఘాలు, బీజేపీ, బీజేవైఎం నేతలు ఈటలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ(అర్బన్) అధ్యక్షుడు సామ రంగారెడ్డి, ఎల్బీనగర్ పార్టీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, కార్పొరేటర్లు నవజీవన్‌రెడ్డి, లచ్చిరెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షులు నరేష్‌యాదవ్, బిజయ్‌భాస్కర్, కుమ్మరి సెల్ కన్వీనర్ మల్కాజిగిరి కుమార్, నాయకులు కృష్ణంరాజు, ఆకుల అఖిల్‌పవన్, మాజీ కౌన్సిలర్ స్వరూప, శైలజ, ప్రవీణ్‌గౌడ్, సిద్ధు ముదిరాజ్, సురేష్, కాకి గంగాధర్‌గౌడ్, శ్రీనివాస్, నాగరాజు, కిరణ్, గట్టు రవి, జగదీష్, భాస్కర్‌రావు, నర్సింహగుప్తా, ప్రశాంతి, భరత్, సాతెల్లి నాగరాజు, గోలి మధుసూదన్‌రెడ్డి, కళ్లెం రవీందర్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, అమరేందర్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, రాజుగౌడ్, మాధవరెడ్డి, జీవన్‌రెడ్డి, రాజేందర్, అరుణసింగ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

సాయి సంస్థాన్ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

దిల్‌సుఖ్‌నగర్, జూలై 7(ఆంధ్రజ్యోతి): దిల్‌సుఖ్‌నగర్ షిరిడీ సాయి సంస్థాన్ ట్రస్ట్ నూతన పాలకమండలి ఆదివారం కొలువుదీరింది. సంస్థాన్ ట్రస్ట్ ఏర్పడిన నాటి నుంచి ఎన్నడులేని రీతిలో మొట్టమొదటి సారిగా ఎన్నికలు లేకుండా నూతన పాలకమండలిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ట్రస్ట్ పాలకమండలి నూతన చైర్మన్‌గా శ్యాంకుమార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికైన పాలకమండలి సభ్యులతో ట్రస్ట్ ఎన్నికల అధికారి ఆదివారం సాయినాథుని సమక్షంలో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ ప్రమాణస్వీకారానికి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. నూతన పాలకమండలిని ఆయన అభినందించారు. ఏకగ్రీవానికి కృషి చేసి న మాజీ చైర్మన్ గుండా మల్లయ్య బృందం కృషిని కొనియాడారు.



కమిటీ సభ్యులను సన్మానిస్తున్న తాజా మాజీ చైర్మన్ గుండా మల్లయ్య

పాలకమండలి సభ్యులు వీరే

చైర్మన్‌గా బీ.వీ.శ్యాంకుమార్, ప్రధాన కార్యదర్శిగా రఘుకుమార్, కోశాధికారిగా వూర నర్సింహగుప్తా, వైస్ చైర్మన్‌లుగా ఆర్.శివశంకరరావు, పీ.వీరప్ప, జాయింట్ సెక్రటరీలుగా కోడి రాజశేఖర్, బీ.కిరణ్‌కుమార్, ఎగ్జిక్యూటీవ్ కమిటీ సభ్యులుగా పద్మాకర్ ఆత్రే, ఎం.శ్యామలరావు, సాయి కృష్ణషిండే, పీ.కృష్ణవేణిలు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్‌లు బచ్చు గంగాధర్, వనం యాదయ్య, వనం రంగయ్య, ఈవీవీ నాగేశ్వరరావుశర్మ, వీ.బాబురావు, వీవీ.రవికుమార్, ఎస్‌వీపీ. సత్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌ని వీడి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్సీలు బొగ్గారపు దయానంద్‌గుప్తా, యెగ్గె మల్లేశంలను ఆదివారం గడ్డిఅన్నారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దుల వేణుయాదవ్ ఆధ్వర్యంలో మాజీ ఫ్లోర్ లీడర్ బద్దుల వెంకటేశ్‌యాదవ్, లింగాల నాగేశ్వరరావు, రమణ, మల్లేషం, విజయ్, శ్రీనివాస్ తదితరులు కలిశారు. - దిల్‌సుఖ్‌నగర్, ఆంధ్రజ్యోతి

ఈదురుగాలులకు వాహనంపై కూలిన వృక్షం

ఓల్డ్‌మలక్‌పేట జూలై 7 (ఆంధ్ర జ్యోతి): ఓల్డ్‌మలక్‌పేటలో శనివారం రాత్రి మోస్తరు వర్షం కురిసింది. వర్షంతో పాటు పెద్ద ఎత్తున ఈదురుగాలులు వీచాయి. గాలులదాటికి వీస్‌కాలనీలో భారీ వృక్షం నేలకూలింది. ఇంటి ముందు నిలిపిన మినీ గూడ్సు వాహనంపై చెట్టు విరిగిపడింది. దీంతో ఆ వాహనం పైభాగం ధ్వంసమైంది. ఆదివారం స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఫారెస్టు అధికారులు సిబ్బందితో వచ్చి వాహనంపైన పడిన చెట్టును కట్‌చేసి తొలగించారు. చెట్టుకూలిన సమయంలో అక్కడ ఎవ్వరు లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.



వృక్షాన్ని తొలగిస్తున్న ఫారెస్టు సిబ్బంది

ఆన్‌లైన్ జాబ్ పేరిట మోసం

సైదాబాద్: ఆన్‌లైన్ జాబ్ పేరిట ఓ వ్యక్తిని ఓ సంస్థ రూ.78వేలు మోసం చేయడంతో బాధితుడు మాదన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. యాఖత్‌పుర రెయిన్‌బజార్‌కు చెందిన హబీబ్ బీన్ హసన్‌అలీ(50) ఏసీసీఐసీఐఎస్ హోటల్స్ కంపెనీలో పెట్టుబడి పెడితే లాభాలలో వాటాలు ఇస్తామని నమ్మబలకడంతో ఆన్‌లైన్ జాబ్‌లో చేరాడు. ఈ క్రమంలో రూ.78వేలు చెల్లించాడు. కొద్ది రోజులకు అతడి వాటా కింద రూ.18వేలు లాభం వచ్చినట్లు కంపెనీ వారు తెలియజేశారు. కానీ ఎంతకు డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయలేదు. దీంతో కంపెనీ మేనేజర్ అర్పిత్‌సింగ్‌కు ఫోన్ చేయగా స్విచాఫ్ చేసి ఉంది. పలుమార్లు ప్రయత్నించినా అందుబాటులో లేకపోవడంతో మోసం జరిగినట్లు గ్రహించి పోలీసులను ఆశ్రయించాడు. మాదన్నపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



జంగమయ్యగౌడ్‌కు నియామకపత్రం అందజేస్తున్న ఆనంద్‌గౌడ్ తదితరులు

ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడిగా జంగమయ్యగౌడ్

అబ్దుల్లాపూర్‌మెట్: బీజేపీ ఓబీసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని కవాడిపల్లికి చెందిన ఆ పార్టీ సీనియర్ నాయకుడు రంగ జంగమయ్యగౌడ్ రెండో సారి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ చేతుల మీదుగా జంగమయ్యగౌడ్ నియామక పత్రం తీసుకున్నారు. కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, పాపయ్యగౌడ్ పాల్గొన్నారు.

పీడిత వర్గాల పక్షాన పోరాటం చేసేది ఎమ్మార్పీఎస్సే

వనస్థలిపురం, జూలై 7(ఆంధ్రజ్యోతి): పీడిత వర్గాల పక్షాన అనేక ప్రభుత్వాలతో పోరు చేసి వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలను సాధించిన చరిత్ర ఎమ్మార్పీఎస్‌కే దక్కుతుందని ఎమ్మార్పీఎస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి బత్తిన సుధాకర్‌మాదిగ అన్నారు. ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎల్బీనగర్‌లోని అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్‌మాదిగ మాట్లాడుతూ కులం పేరు చెప్పుకోవడానికే సిగ్గుపడే నుంచి నేడు పేరు పక్కన మాదిగ అని రాసుకునే వరకు ఎదిగామంటే అది కేవలం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ కృషే అన్నారు. రాబోయే కాలంలో బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధనకై మరింతగా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సురేష్ మాదిగ, యాదగిరిమాదిగ, మహర్షిమాదిగ, నాగరాజ్‌మాదిగ, రాజుమాదిగ, నర్సింహమాదిగ పాల్గొన్నారు.



ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవంలో నేతలు

చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్‌గా రాజు



చాదర్‌ఘాట్: చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం. రాజు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. మల్టీజోన్- 2 నుంచి రాజు బదిలీపై రాగా ఇప్పటి వరకు ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన నంద్యాల సైదులు మల్టీజోన్-2కు వెళ్లారు. ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

నేటి నుంచి మొహర్రం సంతాప దినాలు

చార్మినార్: పాతబస్తీలో సోమవారం మొహర్రం సంతాప దినాలు ప్రారంభం కానున్నాయి. యజీద్ సైన్యం హజ్రత్ ఇమామ్ తలను నరికేసినప్పటి నుంచి ప్రపంచంలోని ముస్లింలు మొహర్రం మాసంలో హజ్రత్ ఇమామ్ హుస్సేన్‌ను స్మరిస్తూ సంతాప దినాలు పాటిస్తుంటారు. సోమవారం మొహర్రం మొదటి రోజును పురస్కరించుకొని అషూర్‌ఖానాల వద్ద మాత్రం, ఈనెల 17న పదవ మొహర్రం రోజు బీబీ కా అలావా బీబీ కా ఆలం ఊరేగింపు నిర్వహిస్తారు.

విల్లా.. గుల్ల

● తాళాలు పగులగొట్టి చోరీ

● 40తులాల బంగారం, లక్ష నగదు అపహరణ

కొత్తపేట, జూలై 7(ఆంధ్రజ్యోతి): నగర శివారు పతుల్లాగూడ గేటెడ్ కమ్యూనిటీలోని ఓ విల్లాలో శనివారం అర్ధరాత్రి దొంగలు పడ్డారు. ఇంటి తాళాలు పగులగొట్టి 40 తులాల బంగారు ఆభరణాలు, రూ.లక్ష నగదును దోచుకెళ్లారు. నాగోలు ఎస్‌హెచ్‌ఓ సుధీర్‌కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం..

పతుల్లాగూడలోని గోల్డెన్ లీఫ్స్ విల్లాస్ గేటెడ్ కమ్యూనిటీలోని నెం.89 విల్లాలో విశ్రాంత పోస్టల్ ఉద్యోగి పురుషోత్తంరెడ్డి కుటుంబ సభ్యులతో ఉంటున్నారు. ఇటీవలే కుమార్తె విదేశాల నుంచి రావడంతో అందరూ కలిసి ఈనెల 3న పుణ్యక్షేత్రాల దర్శనానికి వెళ్లారు. మరో విల్లా (నెం.22)లో ఉంటున్న నీరజారెడ్డి కుటుంబ సభ్యులు కూడా బంధువుల ఇంటికి వెళ్లారు. అయితే, శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు నంబర్ 89 విల్లా తాళాలు పగులగొట్టి బెడ్‌రూంలోని కప్‌బోర్డుల్లో దాచిన 40 తులాల బంగారు ఆభరణాలు, రూ.లక్ష నగదు ఎత్తుకెళ్లారు. ఆదివారం ఉదయం ఇంటికి చేరుకున్న పురుషోత్తంరెడ్డి ఇంటి తాళాలు పగులగొట్టి ఉండడం చూసి చోరీ జరిగినట్లుగా అనుమానించి కమ్యూనిటీ అసోసియేషన్ వారి సహకారంతో నాగోల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎల్బీనగర్ జోన్ డీసీపీ ప్రవీణ్‌కుమార్, ఏసీపీ కృష్ణయ్య, అడిషనల్ డీసీపీ క్రైమ్స్ శ్రీనివాస్, పోలీసు జాగిలాలు, క్లూస్ టీం, వేలిముద్రల నిపుణులు ఘటనా స్థలానికి చేరుకుని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. విల్లా ఎదురుగా ఉన్న సీసీ కెమెరాల పుటేజీని పరిశీలించగా ఇద్దరు యువకులు చోరీచేసి వెళుతున్న దృశ్యాలు అందులో రికార్డయ్యాయి.



ఇద్దరు దొంగల సీసీ ఫుటేజీ

పనిచేయని సీసీ కెమెరాలు..

ఈ గేటెడ్ కమ్యూనిటీలో 54 సీసీ కెమెరాలు పనిచేయడం లేదని పోలీసులు గుర్తించారు. విల్లాల వెనుక మూసీ వైపు ఖాళీ ప్రదేశం ఉండడంతో ప్రహరీని సులభంగా దూకి దుండగులు లోనికి ప్రవేశించి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. చోరీచేసి పరారయిన దుండగులను పట్టుకునేందుకు ప్రత్యేకంగా 3 సీసీఎస్ పోలీసుల బృందాలు, 3 ఎల్‌బీనగర్ జోన్ బృందాలు రంగంలోకి దిగాయని సమాచారం. ఇటీవలే కొత్తగూడెం వద్ద పార్థీ గ్యాంగ్ సభ్యుల్లో ఇద్దరిని నల్లగొండ పోలీసులు పట్టుకున్న సంఘటనను పలువురు గుర్తు చేసుకుంటున్నారు. ఆ గ్యాంగ్‌లోని మిగతా సభ్యులే గేటెడ్ కమ్యూనిటీ విల్లాలో చోరీ చేసి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఈ గేటెడ్ కమ్యూనిటీలో చోరీ తీరుమాత్రం అందుకు భిన్నంగా ఉందని పోలీస్ అధికారులు అభిప్రాయపడుతున్నారు.



దొంగలు చోరీ చేసిన విల్లా

పొంగుతున్న డ్రైనేజీలు.. కంపుకొడుతున్న ఆలయ ప్రాంగణం

● రెండు రోజులుగా రహదారిపై మురికి కంపు

చంపాపేట, జూలై 7(ఆంధ్రజ్యోతి): హస్తినాపురం డివిజన్‌లోని పోచమ్మగడ్డ, భంధన ప్రసన్నాంజనేయస్వామి ఆలయం ఎదుట రెండు రోజుల నుంచి డ్రైనేజీలు పొంగుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. చంపాపేట ఎక్స్‌రోడ్ నుంచి డీఎంఆర్ఎల్ చౌరస్తా వెళ్లే దారిలోని ఆలయం ఎదుట డ్రైనేజీల నుంచి మురికినీరు ప్రవహిస్తుండటంతో ఆలయానికి వస్తున్న భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అదేవిధంగా ఆలయం పక్కన ఉన్న యూనియన్ బ్యాంక్ వెనుక ఉన్న కాలనీలో డ్రైనేజీ నీరు ఎటు వెళ్లలేక నీటి కుంటగా మారింది. భవనాల సెల్లార్లలో మురికి నీరు నిండటంతో మోటర్లతో నీటిని బయటికి తోడుతున్నారు. ఇటు జీహెచ్ఎంసీ, అటు జలమండలి అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం దక్కడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



పోచమ్మగడ్డలో ఇళ్ల మధ్యలో నిలిచిన మురికి నీరు



డీఎంఆర్ఎల్ ఎక్స్‌రోడ్ సమీపంలోని భంధన ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం ఎదుట పొంగుతున్న డ్రైనేజీ

అధ్వానంగా మూత్రశాలలు

● బహిరంగ ప్రదేశంలో మూత్ర విసర్జన
● దుర్వాసనతో ప్రజల అవస్థలు
● పట్టించుకోని అధికారులు

హయత్‌నగర్, జూలై 7(ఆంధ్రజ్యోతి): హయత్‌నగర్ చౌరస్తా కుంట్లూర్ రోడ్డులో మూత్రశాలలు అధ్వానంగా మారాయి. చెత్తాచెదారం, కట్టెలు, రాళ్లతో నిండిపోయాయి. అయినా తప్పని పరిస్థితిలో ప్రజలు, వ్యాపారులు, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చే వారు అందరూ అక్కడే మూత్ర విసర్జన చేస్తున్నారు. రోజుకు వేల సంఖ్యలో బహిరంగ ప్రదేశంలో మూత్ర విసర్జన చేయడం వల్ల స్థానికంగా భరించరాని కంపుకొడుతుంది. రోజు ఎంతో రద్దీగా ఉండే ఆ ప్రాంతంలో జీహెచ్ఎంసీ అధికారులు కనీసం మూత్ర విసర్జన కోసం మూత్రశాలలు నిర్మించకపోవడం శోచనీయం. స్థానికంగా సులబ్ కాంప్లెక్స్ ఉన్నప్పటికీ అక్కడి రేట్లకు ఎవరు కూడా అందులోనికి వెళ్లకుండా బహిరంగ ప్రదేశంలో మూత్ర విసర్జన చేస్తున్నారు. సులబ్ కాంప్లెక్స్‌లో మూత్ర విసర్జనకు వెళ్తే రూ. 10 వసూలు చేస్తున్నారని స్థానికులు తెలిపారు. దీంతో ప్రజలంత చెత్తతో పేరుకుపోయిన మూత్రశాలల వద్దనే మూత్ర విసర్జన చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ కోసం హయత్‌నగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చే వారు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, షుగర్ పేషంట్లు, వాపార నిర్వాహకులు ఇబ్బందిపడుతున్నారు. కుంట్లూర్, పసుమాముల, మదర్ డెయిరీ వైపు వెళ్లె ప్రయాణికులు అందరు కూడా మూత్రశాలలు ఉన్న చోటనే నిలబడి బస్సులను ఎక్కి వెళ్తుంటారు. అక్కడ నిలిచి ఉన్నంతసేపు ముక్కుకు చేతి రుమాలు అడ్డం పెట్టుకుని ప్రాణం బిగపట్టుకుని నిలబడుతున్నారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి మూత్రశాలలు నిర్మించాలని పలువురు కోరుతున్నారు.



హయత్‌నగర్ చౌరస్తా కుంట్లూర్ రోడ్డులో మూత్రశాలల దుస్థితి



మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

గ్రేటర్‌లో బీజేపీని బలోపేతం చేయడమే లక్ష్యం

● కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

బర్కత్‌పుర, జూలై 7 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్‌లో బీజేపీని పూర్తి స్థాయిలో బలోపేతం చేయడమే తమ లక్ష్యమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో సనత్‌నగర్ నియోజకవర్గం కార్యకర్తల సమావేశం ఆదివారం రాత్రి నిర్వహించారు. సమావేశానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో గ్రేటర్‌లోని అన్ని నియోజకవర్గాలలో బీజేపీ జెండా ఎగురవేయాలన్నదే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు పని చేయాలని ఆయన కోరారు. ఎంపీ ఎన్నికల్లో సనత్‌నగర్ నియోజకవర్గ ప్రజలు భారీ మెజార్టీ అందించారని, వారికి ఎంతో రుణపడి ఉంటానన్నారు. సనత్‌నగర్ నియోజకవర్గంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అంకితభావంతో పని చేశారన్నారు. ఏ ఎన్నికలు జరిగిన బీజేపీదే విజయం అని, ఏ శక్తులు అడ్డుకోలేవని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన ఆరోపించారు. ప్రజా సమస్యలపై కార్యకర్తలు దృష్టి సారించాలని కోరారు. సమావేశంలో మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి. బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు. మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విదేశీ విద్యా రుణాలు మంజూరు చేయాలి

రాంనగర్: విదేశీ విద్యా రుణాలు మంజూరు చేయాలని కేంద్ర మాజీమంత్రి సముద్రాల వేణుగోపాలచారి సీఎం రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. విదేశీ విద్యా రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ బ్రాహ్మిణీస్ బిజినెస్ నెట్‌వర్క్(బీబీఎన్). తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డు ఉద్యమాన్ని ఆదివారం నారాయణగూడలో నిర్వహించగా, ముఖ్యఅతిథిగా హాజరైన ప్రారంభించి మాట్లాడారు. విదేశాలలో ఉన్నత చదువులకు వెళ్లాలని, ప్రభుత్వ ఆర్థికసహకారం కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఆర్థిక సహకారం అందించాలన్నారు. ఇందుకోసం ప్రత్యేక బడ్జెట్‌ను విడుదల చేయాలని సీఎంను కోరారు. బీబీఎన్ సంస్థ ప్రధాన కార్యదర్శి విక్రమ్, ప్రతినిధులు బీఎస్ఎన్.మూర్తి, నేపల్లి శశిధర్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | రాజు : 99854 02786